



## తెలంగాణలో వరి పంట కొనే

# నాధుడే లేదు..

- మాటలు చెప్పే మంత్రి మాట చెల్లుబాటు కావడం లేదు..
- నెల రోజులు గా రైతులకు కంటిమీద కునుకు లేదు..
- ప్రభుత్వం ముసలి కన్నీళ్లు మాకొద్దు..
- ప్రభుత్వం పై మండిపడిన మాజీ మంత్రి ఈటల రాజేందర్
- పాలేరు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన ఈటల
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, రైతుల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే

మిగతా 2లో..

(తిరుమలాయపాలెం/ఖమ్మంప్రతినిధి -విజయం న్యూస్)

రైతులు అరుగాలం కష్టపడి పనిచేసి పంటను దిగుబడి చేసి కొనుగోలు కేంద్రానికి తీసుకొస్తే, తెలంగాణలో వరి పంట కొనే నాథుడే లేదని మాజీ మంత్రి ఈటెల రాజేందర్ ఆరోపించారు. ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాల్లోని వివిధ ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ పరిశీలించారు.

## కేసీఆర్‌ను

# గద్దె దించాలి..

- తెలంగాణ కు విముక్తి కల్పించాలి
- ఖమ్మం నుంచి అదిలాబాద్ వరకూ అందరు ఐక్యం కావాలి
- తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరడం లేదు..
- తెలంగాణ లో నీళ్ళు, నిధులు, నియమాల కోసం అంకితభావంతో పని చేసినం.
- తెలంగాణ కోసం కొట్లాడి నోళ్ళు ఎటుబోయినరు..
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి విజయ రామారావు



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ను గద్దె దింపే సమయం ఆసన్నమైందని మాజీ మంత్రి విజయరామారావు పేర్కొన్నారు బుధవారం బిజెపి కార్యాలయంలోబి.జె.పి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నీళ్ల నిధులు నియామకాల పేరుతో తెలంగాణ ఉద్యమం ప్రారంభమై తెలంగాణ సాధించిన తర్వాత కల్వకుంట్ల కుటుంబమే బాగుపడిందని తెలంగాణ రాష్ట్రంలో ఆకలి చావులు నిరుద్యోగం తండవిస్తున్నాయని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బిజెపి పార్టీ సహకరించకపోతే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేది కాదని పేర్కొన్నారు. 5లో..



## పది ఫలితాల్లో

# బాలురదేపై చెయి

**ఖమ్మం జిల్లాలో 88.73-శాతం, భద్రాద్రికొత్తగూడెంలో 78.53 శాతం ఫలితాలు**

**మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి, మే 10 (విజయం న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తగరతి ఫలితాల్లో ఖమ్మం జిల్లా మంచి ఉత్తీర్ణతను సాధించింది. రాష్ట్ర స్థాయిలో 88.73 శాతం ఫలితాలను సాధించిన ఖమ్మం జిల్లా 18వ స్థానంలో నిలిచింది. అలాగే భద్రాద్రికొత్తగూడెం జిల్లా లో 78.53 శాతం ఉత్తీర్ణతను సాధించి 29వ స్థానంకు 2లోఓ

## యూత్ డిక్లరేషన్‌తో తీరనున్న

# తెలంగాణ ఆకాంక్ష

- నిరుద్యోగ యువత భవిష్యత్‌కు బాటలు
- రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్‌లతో తెలంగాణకు ఎంతో మేలు
- కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)



ఈ నెల 8 వ తేదీన సరూర్ నగర్ సభలో ప్రియాంక గాంధీ ప్రవేశపెట్టిన యూత్ డిక్లరేషన్ తో తెలంగాణ అసలైన ఆకాంక్ష నెరవేరనున్నట్టు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు. యువ సంఘర్షణ సభ విజయవంతం అయిన సందర్భంగా బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

మిగతా 2లో..




# సీపీఎం సమరశీల పోరాటాలు చేయండి

- పాలేరు నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి పనిచేయండి
- జూన్,జూలై నెలలో సమరశీల పోరాటాలు చేయాలి
- పంచాయితీ కార్యదర్శుల, గ్రామదీపికల పోరాటానికి సిపిఎం మద్దతుగా అన్ని మండల కేంద్రాల్లో ఆందోళన నిర్వహించాలి
- బీజేపీ చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొట్టేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం...

మిగతా 2లో..

# యూత్ డిక్లరేషన్‌తో తీరనున్న తెలంగాణ ఆకాంక్ష

**మొదటి పేజీ తరువాయి..**

నీళ్ళు, నిధులు, నియామకాలలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని నాడు తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది ఆత్మ బలిధానాలు చేసుకుంటే నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఉమ్మడి రాష్ట్రంలో పార్టీకి నష్టం జరుగుతుందని భావించినా ఏ మాత్రం వెనక్కు తగ్గకుండా ఎలాగైనా తెలంగాణ ప్రాంత వాసులకు న్యాయం జరగాలని ఉద్దేశంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి సోనియమ్మ అని అన్నారు. తన తల్లి కలలు గన్న తెలంగాణ ఆకాంక్ష ఇంకా నెరవెరలేదనే ఉద్దేశంతో ప్రియాంక గాంధీ సరూర్ నగర్ లో 8న నిరుద్యోగ యుతకు లాభం చేకూర్చే విధంగా డిక్లరేషన్ ను ప్రకటించడం పట్ల జిల్లా కాంగ్రెస్ తరపున అభినందనలు తెలిపారు.సభ విజవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. యువ సంఘర్షణ సభలో భాగంగా తెలంగాణ యువత కోసం కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ యువత కు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు.రాబోవు రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అమరవీరుల కుటుంబాలకు బాసటగా నిలుస్తూ ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు 25వేల రూపాయలు పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు అయిన తొలి ఏడాది లోనే 2లక్షల ఉద్యోగాలు కల్పన జరుగుతుందని తెలిపారు.నిరుద్యోగులకు 4వేల రూపాయలు చెల్లించనున్నట్టు తెలిపారు. ఉద్యమ కారుల పై ఉన్న అన్ని కేసులు ఎత్తి వేయడం జరుగుతుందని అన్నారు.కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగ రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చి దిద్దేందుకు సెంట్రలైజెడ్ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్ ను ఏర్పాటు చేసి 7జోన్లల్లో ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్లను ప్రతి జిల్లాలో పెట్టి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను నెలకొల్పడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వ రాయితీలు పొందిన ప్రయివేట్ కంపెనీలలో తెలంగాణ యువతకు 75 శాతం రిజర్వేషన్ కల్పించేల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు.విద్య ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు యూత్ కమిషన్ ఏర్పాటు చేసి రూ.10లక్షల వరకూ వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.బాసరలో రాజీవ్ గాంధీ ఐఐటీ తరహాలో రాష్ట్రంలో 4 నూతన ఐఐటీ లను ఏర్పాటు చేసి గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుంది అన్నారు. పాలమూరు,తెలంగాణ, మహాత్మా గాంధీ, శాతవాహన యూనివర్సిటీలను ఇంటి గ్రేటెడ్ యూనివర్సిటీ లుగా మార్చడంతో పాటు అదిలాబాద్, ఖమ్మం మరియు మెదక్ లలో నూతన ఇంటి గ్రేటేడ్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.యువ మహిళా సాధికారతకు 18 ఏండ్లు నిండిన చదువుకునే ప్రతి మహిళ కు విద్యుత్ స్కూటర్ లను అందజేయడం జరుగుతుంది అన్నారు.ఆర్టీసీ, పోలీస్ ఉద్యోగుల పిల్లల కోసం వరంగల్, హైదరాబాదు లో రెండు విశ్వ విద్యాలయాలు ఏర్పాటు చేసి 6వ తరగతి నుండి పీజి వరకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుంది అన్నారు.అమెరికాలో ఐఎంజి తరహాలో అన్ని వసతులతో కూడిన ప్రపంచ స్థాయి క్రీడా విశ్వవిద్యాలయమును ఏర్పాటు చేసి గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం జరుగుతుంది అని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రవేశపెట్టిన రైతు డిక్లరేషన్ తో ప్రియాంక గాంధీ ప్రవేశపెట్టిన యూత్ డిక్లరేషన్ తో తెలంగాణ అసలైన ఆకాంక్ష ఫలించనున్నదని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్రం బంగారు తెలంగాణ గా ఫరిడ విల్ల నున్నదని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ దేశంలో మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నరని త్వరలోనే ప్రజలు వారిని గద్దె దింపుతారని అన్నారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ...తెలంగాణ అభివృద్ధి తెలంగాణ ఏర్పాటు చేసిన పార్టీ తోనే సాధ్య మవుతుందని అన్నారు. ఎంతో మంది ఆత్మ బలిదానాలు చేసుకుంటే నేడు ఉద్యమానికి సంబంధం లేని వాళ్ళు పదవులు అనుభవిస్తున్నారని అన్నారు. కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పోరాడుతూనే ఉందని, పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ద్వారా సీ ఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ముందుకు సాగుతున్నారని, హత్ సే హత్ యాత్ర %ఎబ% అనుసంధానంగా పీపుల్స్ మార్చ్ పాద యాత్ర ద్వారా రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. యువ జన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ మాట్లాడుతూ... నిరుద్యోగ యువత అధైర్య పడొద్దని రానున్నది ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని కచ్చితంగా ఉద్యమ నినాదాలు తీరనున్నాయని అన్నారు. వీరితో పాటు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్లు పాల్గొన్నారు.

# తెలంగాణలో వరి పంట కొనే నాధుడే లేదు..

**మొదటి పేజీ తరువాయి..**

రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్ని రోజులైంది, ఎవరైనా ఈ కొనుగోలు కేంద్రానికి ఎవరైనా వచ్చారా..? కొనుగోలు చేస్తున్నారా..? అని అడిగి వివరాలను తెలుసుకున్నారు. కొందరు రైతులు ఆవేశంగా మాట్లాడితే, మరికొంతమంది కన్నీరుతో మాట్లాడారు. నెల రోజులు దాటినప్పటికి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చూసే నాథుడే లేరన్నారు. ఒక వైపు వర్షం వస్తుంటే మాగుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని, వర్షం పోయిన తరువాత ధాన్యంను అరబెట్టుకోవడం, సాయంత్రం కాగానే దగ్గరేయడం ఇదే మా జీవితంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మీకు కచ్చితంగా బీజేపీ అండగా ఉంటుందని, మేమంతా అండగా ఉంటామని భరోసానిచ్చారు. అనంతరం ఈ మీడియాతో ఈటెల రాజేందర్ మాట్లాడారు. తెలంగాణాలో ధాన్యం కొనే నాధుడే లేడన్నారు. మిల్లర్లు క్వింటాకి 10 కేజీలు కటింగ్ చేస్తున్నారన్నారు. అకాల వర్షాలతో పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం పట్టించుకన్న పాపాన పోలేదన్నారు. నెల రోజులుగా రైతులకు కంటి మీద కునుకు లేకుండా పోయిందన్నారు. ధాన్యం కొనుగోలు చేయక పోవడంతో రైతులకు కల్లాలే ఇళ్లు అయినాయన్నారు. మాటలు చెప్పే జిల్లా మంత్రి మాట చెల్లుభాటు కావడంలేదన్నారు. అకాల వర్షాలతో వరి పంట నేల రాలిందన్నారు. ఐకేపీ సెంటర్లో నెల రోజులు గడుస్తున్నా వడ్లు కొనడం లేదని, ప్రభుత్వం ముసలి కన్నీళ్లు మాకొద్దన్నారు. జిల్లా మంత్రి అధికారులు ధాన్యం ఏ మిల్లుకు పోవలో చెప్పలేదని ఆరోపించారు. రైతుల ధాన్యం 10 కేజీల కోత విధించడం సిగ్గు మాలిన తనమన్నారు. నేను అసెంబ్లీ లో అడిగితే 600 గ్రాముల కంటే ఎక్కువ తీసుకోవడం లేదని చెవుతున్నరు.. 10 కోత పై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఐదువేల రైతు బంధు ఇస్తే 10 వేలు నష్టం వచ్చిందని, రైతులకు ఏం ప్రయోజనం ఉందన్నారు. దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించాలన్నారు. రైతులను ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. రైతులను ఆదుకోకపోతే కచ్చితంగా బీజేపీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ రమేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గల్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులు నున్నా రవి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ ఇంచార్జ్ విద్యాసాగర్ రెడ్డి, కూసుమంచి మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి నకరికంటి వీరభద్రం, కిసాన్ ముర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ హాజరైయ్యారు.

# పది ఫలితాల్లో బాలురదేపై చెయ్యి

పడిపోయింది. అయితే ఖమ్మం జిల్లాలో బాలురులది పై చెయి కాగా, భద్రాద్రికొత్తగూడెంలో బాలికలు పై చెయ్యి సాధించారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 8739 మంది బాలురు, 8087 మంది బాలికలు మొత్తం 16,826 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 14,928 మంది ఉత్తీర్ణత సాధించారు. అందులో 7604 మంది బాలురు ఉత్తీర్ణత సాధించగా, 7324 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు. అంటే 2080 మంది బాలురు, బాలికలంటే ఎక్కువగా ఉత్తీర్ణత సాధించారు. ప్రతి ఏడాది బాలికలదే పై చెయ్యి ఉండేది. కానీ ఈ ఏడాది పదోతరగతి ఫలితాల్లో బాలురదే పై చెయ్యి సాధించడం గమనర్హం. అలాగే భద్రాద్రికొత్తగూడెం జిల్లో 6087 మంది బాలురు, 6394 మంది బాలికలు మొత్తం 12,481 మంది పరీక్షలు రాయగా 9801 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. అందులో 630 మంది బాలురు, 5171 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాల డీఈవో సంతోషం వక్తం చేశారు.

# సీపీఎం సమరశీల పోరాటాలు చేయండి

**ఖమ్మం, మే10(విజయం న్యూస్):**

పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక సమస్యల పరిష్కారం కోసం రానున్న జూన్ జూలై నెలలో నియోజకవర్గ వ్యాప్తంగా ఆందోళనలు చేయనున్నట్లు, ఈ ఆందోళన పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు.. స్థానిక ఖమ్మం సుందరయ్య భవనంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బుగ్గ వీటి సరళ అధ్యక్షులు జరిగిన పాలేరు నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న స్థానిక సమస్యలపై జూన్ జూలై నెలలో మండల కేంద్రాల్లో ఆందోళనలు నిర్వహించినట్టు, ఈ ఆందోళన పోరాటాలకు ప్రజలు కార్యకర్తలు సిద్ధం కావాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యంగా పాలేరు నియోజకవర్గంలో ఒక ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని, ప్రతి మండలంలో మినీ స్టేడియంలు ఏర్పాటు చేయాలని,ప్రతి మండల కేంద్రంలో వ్యవసాయ గోడాన్స్ ఏర్పాటు చేయాలని, ఖమ్మం రూరల్ మండలంలో ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాలను, ఎస్సీ బాలుర బాలికల వసతి గృహాలు ఏర్పాటు చేయాలని, అర్హులైన వాళ్లందరికీ ఇల్లు స్థలాలు ఇవ్వాలని, డబల్ బెడ్రూమ్స్ అన్ని గ్రామాలకు మంజూరు చేయాలని,భక్త రామదాసు లింకు కాలువలు తిరుమలయపాలెం మండలంలో అన్ని గ్రామాలకు ఇవ్వాలని తదితర సమస్యలు, ఇంకా స్థానిక సమస్యల పైన ఆందోళనలో పోరాటాలు చేయునట్లు ఆయన తెలియజేశారు. గ్రామ దీపికలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం శ్రేణులు మద్దతు తెలియజేయాలని, అన్ని మండల కేంద్రాల్లో వారికి మద్దతుగా ఆందోళన నిర్వహించాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. బిజెపి సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను నమ్మించేందుకు ప్రయత్నం చేస్తుందని ఇలాంటి తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టే విధంగా కార్యకర్తలు సిద్ధం కావాలని, ప్రజలకు నిజాలు తెలిపేందుకు కార్యకర్తలు సోషల్ మీడియాలో ప్రచారం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ రానున్న కాలం పోరాటాల కాలమని జిల్లావ్యాప్తంగా అన్ని సమస్యల పైన పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఒక మినీ పరిశ్రమను ప్రారంభించాలని ఇంకా ఇంట్లో ఇళ్ల స్థలాలు డబల్ బెడ్రూమ్స్, తదితర సమస్యల పైన జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేయాలని ఆయన తెలియజేశారు. పాలేరు నియోజకవర్గంలో బలమైన పార్టీగా సిపిఎం ఉందని, మిత్రపక్షల ఐక్యతతో పాలేరుని గెలుచుకోవాలని, ఆ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ విస్తృత సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, గురవర్తి నాగేశ్వరరావు, ఊరడి సుదర్శన్ రెడ్డి, మండల కార్యదర్శులు నంద్ర ప్రసాద్, కొమ్ము శ్రీను, కె.వి.రెడ్డి, నాయకులు అంగిరేకుల నరసయ్య, తాళ్లూరు వెంకటేశ్వర్లు, పొన్నెకంటి సంగయ్య, తమ్మినేని వెంకట్రావు, పి.మోహన్ రావు, గన్యా నాయక్, దుగ్గి వెంకటేశ్వర్లు, నందిగామ కృష్ణ, దాసరి మహేందర్, బింగి రమేష్, ఏటుకూరు రామారావు, రచ్చ నరసింహారావు, నాగాటి సురేష్, వీరన్న, నాగేశ్వరరావు, మారుతి కొండల్, పగడి కత్తులు నాగేశ్వరరావు, పిట్టల రవి, రత్తమ్మ తదితరులతో పాటుగా మరో 250 మంది పాల్గొన్నారు.

# కోరి తెచ్చుకొన్న రాష్ట్రంలో కోటి కష్టాలు

**ప్రభుత్వ అసమర్థత వల్లే కష్టాలకు నిలయంగా మారింది**

**హాత్ సే హాత్ జోడో యాత్రలో మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్**



**(సత్తుపల్లి-విజయంన్యూస్)**

కోరి తెచ్చుకున్న రాష్ట్రాన్ని కోటి అప్పులు పాలు చేశారని, కోటి సమస్యలతో ప్రజలు సతమతవుతున్నారని, ఇదంతా ప్రభుత్వ అసమర్థత వల్లనే జరిగిందని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ఆరోపించారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 39వ రోజు హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా బుధవారం వేంసూరు మండలంలోని దిద్దేపూడి, మర్లపాడు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఇంటి ఇంటికి తిరుగుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలుపుతూ రాహుల్ గాంధీ సందేశాన్ని మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన చార్జిషీట్ని ప్రజలకు అందించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ అధికారం కోసం ప్రజలకు ఇచ్చిన ఇంటి నిర్మాణానికి రూ.3లక్షల హామీ, గొర్రెల పంపిణీ పథకం, పోడు భూమి పట్టాలు, దళితబంధు పథకం, రైతు రుణమాఫీ హామీలపై నిలదీస్తూ ప్రజలను ఇంకెంతకాలం మీ గారడీమాటలతో మోసం చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత బంధు పథకంలో రాష్ట్రంలోని కొంతమంది ఎమ్మెల్యేలు రూ.3లక్షల దాకా వసూలు చేశారని రాష్ట్ర సీఎం చెప్పడం ప్రభుత్వ అవినీతికి అద్దం పడుతోందని ప్రజలు దీనిని గమనించాలని కోరారు. సాధారణ దాన్యముతో పాటు తడిసిన ధాన్యానికి కూడా గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి, రైతుల ఖాతాల్లో త్వరితగతిన డబ్బులు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రియాంక గాంధీ హైదరబాద్ లో విద్యార్థి, నిరుద్యోగుల కోసం ప్రకటించిన యూత్ డిక్లరేషన్ కి చాలా మంచి స్పందన వస్తోందని, ఈ డిక్లరేషన్ పట్ల విద్యార్థులు, నిరుద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఇంతకాలం ఉద్యోగాల పేరుతో మోసంచేసి తమ జీవితాలను అంధకారం చేసిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను వచ్చే ఎన్నికల్లో ఓడించేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, ఎస్సీ సెల్ కన్వీనర్ కొండూరు కిరణ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సోమిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మోరంపూడి సుధీర్ బాబు, ఎంపిటిసి మందపాటి రాఘవరెడ్డి, లక్ష్మారెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం








**(ఇల్లెందు-విజయం న్యూస్)**

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సష్టంచారు. గత 20 సంవత్సరాల ఇల్లందు ఇంటర్ విద్యావ్యవస్థలో అంచెలంచెలుగా ఎదుగుతు మండల స్థాయి ర్యాంకుల నుండి రాష్ట్ర స్థాయి ర్యాంకుల వరకు సాధిస్తున్న ఏకైక విద్యా సంస్థ శ్రీ చైతన్య జూనియర్ కళాశాల అని సంస్థ చైర్మన్ తెలిపారు. దానికి నిదర్శనం ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో ఇంటర్ సెకండ్ ఎంపీసీ విభాగంలో ఎండీ. ఫాథషరోస్ 1000 మార్కులకు గాను 981మార్కులు, బైపీసీ విభాగంలో టి.భవ్యశ్రీ 1000 మార్కులకు గాను 983 మార్కులు, సీఈసీ విభాగంలో ఎండీ.సోనియా 1000 మార్కులకు గాను 955 మార్కులతో రాష్ట్ర స్థాయి మార్కులను సాధించినారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీపీసీ విభాగంలో పి.నవ్య 470 మార్కులకు గాను 450 మార్కులు, బైపీసీ విభాగంలో బి.నాగేశ్వరరావు 440 మార్కులకు గాను 391 మార్కులు, సీఈసీ విభాగంలో నరేందర్ 500 మార్కులకు గాను 386 మార్కులు సాధించినారు. ఇంతటి గణ విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు, పట్టణ పుర ప్రముఖులకు అధ్యాపక బృందానికి, విద్యార్థిని, విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస్ కాళేజీ డైరెక్టర్స్ కృతజ్ఞతలు తెలియచేశారు.








# కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంను మిల్లులకు తరలించాలి

**పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించిన కలెక్టర్**

**ఖమ్మం, మే 10(విజయం న్యూస్):**

ధాన్య సేకరణ కేంద్రాల్లో సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు కేటాయించిన రైస్ మిల్లులకు రవాణా అయ్యేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ ఐడిఓసి లోని కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో ధాన్య సేకరణ, రవాణాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 236 ధాన్య సేకరణ కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు, ఇప్పటి వరకు 143 కేంద్రాల ద్వారా 5,781 మంది రైతుల నుండి 52,967.080 మెట్రిక్ టన్నుల ధాన్య సేకరణ చెందినట్లు ఆయన తెలిపారు. 49,568.200 మెట్రిక్ టన్నుల ధాన్యం సంబంధిత మిల్లులకు తరలించినట్లు ఆయన అన్నారు. రవాణాకు వాహనాల ఏర్పాటు వెంట వెంటనే చేపట్టాలన్నారు. ధాన్య సేకరణ ఎక్కువగా జరుగుతున్న కేంద్రాల వద్దకు అవసరమైన లారీల ఏర్పాటు చేయాలన్నారు. 300 లారీలను అందుబాటులో ఉంచుకొని, రవాణా వేగవంతం చేయాలన్నారు. గన్నీ బ్యాగులు అవసరమైన చోట ముందస్తుగా అందజేయాలన్నారు. రైతులకు ఏ దశలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. తరుగు, సమయానికి లారీలు రాకపోవడం, కాంటా చేయకపోవడం తదితర సమస్యలు ఎదురైతే జిల్లా కేంద్రంలోని కంట్రోల్ రూంలో ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్లు 1077, 9063211298 లకు కాల్ చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా సహకార అధికారిణి విజయ కుమారి, డిఆర్డీవో విద్యాచందన, జిల్లా రవాణాధికారి టి. కిషన్ రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ సోములు, సహాయ మేనేజర్ నర్సింహారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులపై బెదిరింపులకు దిగడం తగదు

**సమ్మెకు సంఘీభావం తెలిపిన ప్రముఖ న్యాయవాది మద్ది శ్రీనివాస్ రెడ్డి**

**(కూసుమంచి-విజయంన్యూస్)**



తమ సమస్యలను పరిష్కించాలని డిమాండ్ చేస్తూ గత కొద్ది రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులపై ప్రభుత్వం మొండి వైఖరి అవలంభిస్తు బెదిరింపులకు దిగడం తగదని ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మద్ది శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గ కేంద్రమైన కూసుమంచిలో జరుగుచున్న నియోజకవర్గ వర్గ స్థాయి, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె కు తన సంపూర్ణ మద్దతు తెలియజేసిన ఆయన రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు జరుపుతున్న సమ్మెలో భాగంగా, కూసుమంచిలో జరుగుచున్న ఈ కార్యక్రమములో పాల్గొని మాట్లాడుతూ, జూనియర్ పంచాయతీ కార్యదర్శులను పేర్మినెంట్ చేయాలనీ, వారి 4 సంవత్సరాల ప్రొబ్బేనరీ కాలాన్ని సర్వీస్ గా గుర్తించాలని, అదే విదంగా అవుట్ సోర్సింగ్ వారిని జేపీఎస్ గా ప్రమోట్ చేసి,పర్మినెంట్ చేయాలనీ, అర్హులైన పంచాయతీ కార్యదరులకు ప్రమోషన్స్ ఇవ్వాలని, మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని, జీ వో 317 వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలనీ, పరస్పర బదిలీలు, స్పోస్ బదిలీలు చేపట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమములో యూనియన్ నాయకులు అంబాల అంజి, రామకృష్ణ, మోర శ్రీనివాస్, సాయి కుమార్, దినేష్, వినోద్, రేఖ, సృజన, భవ్య సుస్మిత, తదితరులు పాల్గొన్నారు

# ప్రతి కార్యకర్తకు అండగా కాంగ్రెస్

**పీసీసీ సభ్యులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్**

**బాధిత కుటుంబానికి 2 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత**

**రెండవ డివిజన్ కార్పొరేటర్ మాలిధు వెంకటేశ్వర్లు**



**(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)**

ప్రతి కార్యకర్తకూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పిసిసి సభ్యులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ అన్నారు. రెండవ డివిజన్ కు చెందిన జుజ్జూరి బ్రహ్మయ్య రోడ్డు ప్రమాదంలో మరణించగ బుధవారం ఆ డివిజన్ కార్పొరేటర్ మలిధు వెంకటేశ్వర్లుతో కలిసి రెండు లక్షల రూపాయల చెక్కును మృతిని బార్య అరుణకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తూ మరణిస్తే వారికి 2 లక్షల రూపాయలను ప్రమాద బీమా గా చెల్లిస్తుంది అన్నారు. అందులో భాగంగానే రెండవ డివిజన్ కు చెందిన జుజ్జూరి బ్రహ్మయ్య ఆర్టీసీ బస్ ప్రమాదంలో మృతి చెందారు. డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు ప్రోత్సాహంతో కాల్వ నరసింహారావు ఐడి ద్వారా మృతుడు బ్రహ్మయ్య కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకొని ఉండడంతో ఆయనకు చెక్కు అంద జేయడం జరిగిందని తెలిపారు. ఇందుకు కాల్వ నరసింహారావును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ల అధ్యక్షులు,2 వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు గారు, 8 వ డివిజన్ కార్పొరేటర్ లాకవత్ సైదులు, 49 డివిజన్ కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మారం కరుణాకర్ రెడ్డి, రబ్బానీ, గోపి, డివిజన్ అధ్యక్షులు రాంబాబు హాజరైయ్యారు.

# ఘనంగా"డిస్ట్రిక్ట్ పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్" వేడుకలు..

**ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్**

**క్రీడా పోటీలలో గెలుపొందిన పోలీస్ అధికారులు, సిబ్బందికి బహుమతులను అందించిన ఎస్పీ**

**(కొత్తగూడెం-విజయం న్యూస్)**



భద్రాద్రికొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురం నందు డిస్ట్రిక్ట్ పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ ముగింపు సంబురాలు అంబరాన్నంటాయి. గత మూడు రోజులుగా నిర్వహించిన క్రీడా పోటీలలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. నిర్వహించిన అన్ని క్రీడా పోటీలు కూడా ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ పాల్గొన్నారు. గౌరవ అతిథిగా ఆయన సతీమణి ప్రీతి పాల్గొన్నారు. ముందుగా ముఖ్యఅతిథిని 09 ప్లాటూన్లతో స్పోర్ట్స్ పెరేడ్ ద్వారా ఆహ్వానం పలికారు.అనంతరం 100 మీటర్ల పరుగు పందెం ఫైనల్, టగ్ ఆఫ్ వార్ ఫైనల్ పోటీలను నిర్వహించారు.అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ నిరంతరం విధి నిర్వహణలో ప్రజలకు సేవలందిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందిని ఈ స్పోర్ట్స్ మీట్ ద్వారా కలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరికి క్రీడలు, వ్యాయామం ఒక భాగంగా ఉండాలని, ముఖ్యంగా పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమ శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడానికి ఎదో ఒక వ్యాయామం గానీ, క్రీడను గానీ అలవాటుగా చేసుకోవాలని సూచించారు. క్రీడలలో గెలుపోటములు సాధారణమని,క్రీడా స్ఫూర్తితో ఓటమిని కూడా ఆనందంగా స్వీకరించినప్పుడే జీవితంలో కూడా ఒడిదుడుకులను ఎదుర్కోగలమని అన్నారు.అనంతరం ఈ క్రీడలలో గెలిచిన క్రీడాకారులకు బహుమతులను,ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం స్పోర్ట్స్ మీట్ కు ప్రతీకగా సూచించే పోలీస్ పతాకాన్ని గౌరవ ఎస్పీ గారికి క్రీడాకారులు అందించారు.అనంతరం పటాసులు కాల్చి క్రీడా సంబురాలను ఘనంగా ముగించారు.క్రీడా పోటీల్లో అన్ని సబ్ డివిజన్ల నుండి పోలీస్ అధికారులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, డిఎస్పీలు రెహమాన్, వెంకటేష్, రాఘవేంద్రరావు, ఆర్ఐలు, సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదానంతోనే.. ప్రాణదానం..

**కీట్స్ కళాశాల స్టూడెంట్స్ సేవాభావం భేష్...**

**మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వర రావు..**



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ఖమ్మం జిల్లాలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల మరియు ఖమ్మంజిల్లా డి.ఎం.అండ్.హెచ్.ఓ ఆధ్వరంలో నిర్వహించిన రక్తదాన శిభిరం ద్వారా కీట్స్ కళాశాల స్టూడెంట్స్ సామాజిక సేవలు హర్షణీయమని ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు అన్నారు..బుధవారం కిట్స్ కళాశాల ప్రాంగణంలో రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు.. విద్యార్థులు మరియు ఉపాద్యాయులు కలిసి 127 యూనిట్ల రక్తనిధిని సేకరణ అభినందనీయమన్నారు.. ఈరక్తనిధిని తన సమక్షంలో ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన వైద్యశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల ఎంఆర్వో సుమ, కళాశాల ప్రిన్సిపాల్. డాక్టర్.కృష్ణమూర్తి, శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య, సీఈవో-శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్-కోఆర్డినేటర్ పాషా, వివిధవిభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ పి.మాధవ్, కే. సాయికృష్ణ, కె.భార్గవ్, రవి,వినయ్, మౌలానా ఉమామహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



# కోయగూడెం ఉపరితల గని పరిసర గ్రామాలలో వైద్య శిబిరం నిర్వహణ

**(ఇల్లందు-విజయం న్యూస్)**

ఆజాదీ కా అమృత్ మహోత్సవం సందర్భంగా సింగరేణి ఇల్లందు ఏరియా జి.యం. ఎం.షాలేం రాజు ఆదేశాల మేరకు 114 వ వారంకార్యక్రమంలో భాగంగా కోయగూడెం ఉపరితల గని పరిసర ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. కోయగూడెం ఉపరితల గని పరిసర ప్రాంతాలైన దారపాడు, కొత్తూరు, లక్ష్మీపురం, కొప్పురాయి మరియు పెట్రాంచెలక స్టేజి గ్రామాలలో మహిళలకు పరిశుభ్రత పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే గ్రామ ప్రజలకు వేసవి కాలంలో లో తీసుకోవలసిన ఆరోగ్య పరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికీ వైద్యం అందించి ఉచితంగా మందులు అందించారు. ఈ శిభిరం లో గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులకు మంత్రి పువ్వాడ అభినందనలు..

**పెరిగిన ఉత్తీర్ణత శాతం..హర్షం వ్యక్తం చేసిన మంత్రి..**

**అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించిన మంత్రి పువ్వాడ**

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**



పదవ తరగతి ఫలితాల్లో ఖమ్మం జిల్లా విద్యార్థులు తిరుగులేని ప్రతిభను కనబరిచారని ఉత్తీర్ణతలో రాష్ట్రంలో వెనుక బడిన జిల్లా నేడు ప్రత్యేక స్థానం కైవసం చేసుకుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు పేర్కొన్నారు. నేడు ప్రకటించిన ఎస్సెస్సీ ఫలితాల్లో గత సంవత్సరంతో పోల్చితే ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరిగిందని రానున్న రోజుల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుతామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మంత్రి పువ్వాడ సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా విద్య శాఖ ఆదికారి, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందిని, విద్యార్థులను మంత్రి అభినందించారు. ఇదే ఉత్సాహంతో పని చేసి, మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని కొరారు.

# స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన సత్తుపల్లి విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే సండ్ర

**(సత్తుపల్లి-విజయంన్యూస్)**

సత్తుపల్లి ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో చదువుతూ తెలంగాణ రాష్ట్ర ఇంటర్ పరీక్షా ఫలితాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో హెచ్ఈసీ(ఈఎం) విభాగంలో 972 మార్కులతో స్టేట్ -1 ర్యాంక్ సాధించిన



సత్తుపల్లి విద్యార్థిని దాసరి సిరిని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య సత్తుపల్లి లోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. రానున్న కాలంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. దాసరి సిరి తల్లిదండ్రులకు కాలేజీ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

# ఈనెల 12న ఖమ్మంలో ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీ ప్రదర్శన

- ఔత్సాహికులు ముందుకు రావాలి
- జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ అజయ్ కుమార్

**ఖమ్మం, మే 10(విజయం న్యూస్):**
"ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి పథకం-తయారీ సంస్థల క్రమబద్ధీకరణ" క్రింద జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 12 (శుక్రవారం) ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు భక్త రామదాసు కళాక్షేత్రం, పాత బస్ స్టేషన్ దగ్గర, ఖమ్మం నందు ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీ ప్రదర్శన కార్యక్రమము నిర్వహించనున్నట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ అజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అష్ట లక్ష్మి ఎంటర్ ప్రైజస్, కార్తికేయ ఎంటర్ ప్రైజస్, బెస్ట్ ఇంజనీరింగ్ సంస్థల ద్వారా రోస్టర్ ఆయిల్ ఎక్స్‌పెల్లర్, పల్వరైజర్, దాల్ మిల్, ఇండియన్ స్నాక్స్ మేకింగ్ ఎక్విప్మెంట్, అన్ని




రకాల ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీలను ప్రదర్శించబడతాయన్నారు. వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పేందుకు అనేక అవకాశాలు ఉన్నాయని, వ్యవసాయ ఆధారిత యూనిట్లను నెలకొల్పేందుకు ఔత్సాహికులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అర్హులైన వారికి ప్రభుత్వం 35 శాతం సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాన్ని మంజూరు చేస్తుందన్నారు. ఔత్సాహికులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని పరిశ్రమలను విరివిగా ఏర్పాటు చేయాలనీ, దాంతో ఉమ్మడి ఖమ్మం జల్లాలో అధిక సంఖ్యలో ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అదేవిధంగా ప్రజల అవసరాలకు సరిపడా ఆహార ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ సందర్భంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన కోసం ప్రభుత్వాలు వివిధ పథకాల కింద అందిస్తున్న తోడ్పాటుపై ఔత్సాహికులకు వివిధ శాఖల అధికారులు అవగాహన కల్పిస్తారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బ్యాంకు అధికారులు ఇట్టి కార్యక్రమములో పాలుపంచుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఉత్సాహవంతులకు అదే రోజున స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడునని, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలోని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, నిరుద్యోగ యువత, రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ కార్యక్రమం లో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జనరల్ మేనేజర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




## ఏన్కూరు పదో తరగతి పరీక్ష ఫలితాలు ఇవే

**ఏన్కూరు మే 10 (విజయం న్యూస్)**
పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఏన్కూరు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. నాలుగు ఉన్నత పాఠశాలలు నూరు శాతం ఫలితాలు సాధించాయి. గురుకుల బాలుర విద్యాలయం, ఏ హెచ్ ఎస్ మూల పోచారం ఆశ్రమ పాఠశాల, టిఎల్ పేట గుడ్ న్యూస్ స్కూల్, తిమ్మారావుపేట సెయింట్ మేరీ ఉన్నత పాఠశాల విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. కస్తూరిబా గాంధీ విద్యాలయం 96 శాతం, ఏన్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , తిమ్మారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 92 శాతం ఉత్తీర్ణత సాధించాయి. వినయ్,ప్రేమ్ కుమార్,సింధు, శ్రీవల్లి,శివ,పల్లవి, ప్రవళిక, పావని,లావణ్య, వైష్ణవి, స్పందన, స్వాతి, రాజేశ్వరి, అక్షిత తదితరులు ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచి ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు



## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయండి

### అధికారులకు సూచించిన కలెక్టర్

**ఖమ్మం, మే 10(విజయం న్యూస్):**
డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో ఇంజనీరింగ్ అధికారులతో డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 7,139 డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు చేపట్టగా, ఇందులో 5,586 ఇండ్ల నిర్మాణాలు పూర్తి అయినట్లు తెలిపారు. రోడ్లు భవనాల ఇంజనీరింగ్ శాఖచే 2,576 ఇండ్లకుగాను 2,074, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖచే 2,338 ఇండ్లకుగాను 1,815, టీఎస్ ఇడబ్ల్యూఐడిసి చే 1,773 ఇండ్లకు గాను 1,629, పీఆర్ ఇంజనీరింగ్ శాఖచే 452 ఇండ్లకు గాను 68 ఇండ్ల నిర్మాణాలు పూర్తయినట్లు ఆయన అన్నారు. మిగులు ఇండ్లు వివిధ దశల్లో ఉన్నట్లు ఆయన తెలిపారు. మౌళిక సదుపాయాలు, త్రాగునీరు, శానిటేషన్, విద్యుత్ తదితర సదుపాయాలకల్పన పనులు వేగవంతం చేయాలన్నారు. ఇండ్ల నిర్మాణంలో చివరి దశలో ఉన్నట్లు, మిగులు పనులు పూర్తి చేసి వచ్చే రెండు నెలల్లోగా నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారిణి శిరీష, పీఆర్ ఎస్ఇ సుదర్శన్ రావు, పీఆర్, ఆర్ అండ్ బి, ట్రైబల్ వెల్ ఫెర్ ఇఇలు కెవికె. శ్రీనివాస్, చంద్రమౌళి, శ్యామప్రసాద్, తానాజీ, డిఇ లు, ఏఇ లు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను గద్దె దించాలి..



**మొదటి పేజీ తరువాయి..**
బంగారు తెలంగాణ పేరుతో రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం దోచుకున్నారని ఆరోపించారు. కెసిఆర్ కుటుంబం లిక్కర్ స్కాం, ఇసుకమాఫియా, ల్యాండ్ మాఫియాలో ఇరుక్కుపోయారని ధ్వజమెత్తారు, రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ను గద్దె దించే బాధ్యత తెలంగాణ ఉద్యమకారులు ప్రజా సంఘాలు ప్రజాస్వామ్య వాదులు మేధావులు కార్మికులు కర్షకులు బాధ్యత తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర విముక్తికి సహకరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కోసం పాల్గొనడం కానీ పతులు కోసం కాదని కానీ నేడు కల్వకుంట్ల కుటుంబం పదవుల కోసమే అన్నట్లుగా తెలంగాణను దోచుకుంటున్నారని విమర్శించారు. సామాజిక తెలంగాణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ వై దిలీప్ కుమార్ మాట్లాడుతూ లాభాల బాటలో ఉన్న సింగరేణి సంస్థను నేడు నష్టాలు ఊబిలోకి తీసుకొచ్చారని సింగరేణి సంస్థలో వచ్చిన లాభాలను కార్మికులకు పంచకుండా వారిని నట్టేట ముచ్చుతున్నారని విమర్శించారు మైనింగ్ పేరుతో ఫారెస్ట్ ను నాశనం చేసి పర్యావరణానికి హాని కలిగిస్తున్నారని మైనింగ్ మాఫియా అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, బిజెపి జిల్లా ఇంచార్జ్ కొడకంచి రమేష్, రుద్ర ప్రదీప్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మంద సరస్వతి, నాయకులు నెల్లూరు కోటేశ్వరరావు, ఉపేందర్ గౌడ్, శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




## కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శుల సమ్మె

**ఏన్కూరు మే 10 (విజయం న్యూస్)**
ఏన్కూరులో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె కొనసాగుతున్నది. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత కొన్ని రోజుల నుండి కార్యదర్శులు సమ్మె చేస్తున్నారు. విధించిన గడువులోగా విధుల్లో చేరాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ పంచాయతీ కార్యదర్శులు సమ్మెను కొనసాగిస్తున్నారు. అయితే ప్రభుత్వ ఆదేశాలతో ఎంపీడీవో అశోక్ విధుల్లో చేరాలని కోరటంతో ఆరుగురు పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరిన సంగతి తెలిసిందే.

## ఉత్తమ ప్రతిభ అవార్డు పొందిన హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు

### హోంమంత్రి,డీజీపీ చేతుల మీదుగా అవార్డు ప్రధానం

**తల్లాడ మే10 (విజయం న్యూస్)**
విధి నిర్వహణలో అత్యున్నత ప్రతిభ కనబరిచినందుకుగాను తల్లాడ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కొలిపాక ఆంజనేయులుకు ఉత్తమ అవార్డు అందుకున్నారు.




బుధవారం హైదరాబాదులో రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమ్మద్ అలీ, రాష్ట్ర డిజిపి అంజనీకుమార్ చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు సెంట్రల్ మెడల్ యాంత్రికు సురక్ష సేవా పథకం అవార్డుకు ఆయన ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ అవార్డుకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని, ఈ అవార్డుతో రానున్నరోజుల్లో కూడా రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి, డిజిపి, జిల్లా పోలీసు అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# డోర్నకల్-మిర్యాలగూడ రైలు మార్గం

# అలైన్మెంట్ మార్చాల్సిందే..!

- ఎంపీ నామ నాగేశ్వరరావు డిమాండ్
- విలువైన భూములు మీదుగా రైల్వే లైన్ కు ప్రజల ఆక్షేపణ
- అలైన్మెంట్ మార్చి, ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలి
- రైల్వే లైన్ ప్రతిపాదనలు వల్ల 11 గ్రామాలు ప్రభావితం
- అలైన్మెంట్ మార్చాలని బాధిత గ్రామాల తీర్మానం
- రైల్వే లైన్ సర్వేపై ప్రజాభిప్రాయాన్ని సేకరించాలి
- విలువైన భూములు, స్థలాలు, నివాసాలు, వెంచర్లు మీదుగా రైల్వే లైన్ వద్దు
- ఈ మేరకు కేంద్ర రైల్వే మంత్రికి ఆయా గ్రామాలు తీర్మానాలు, ఫిర్యాదులు
- కేంద్ర రైల్వే మంత్రికి, జీఎం కు, ఉన్నతాధికారులకు బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు లేఖలు

ఖమ్మం, మే 10(విజయం న్యూస్):

దక్షిణ మధ్య రైల్వే డోర్నకల్ -మిర్యాలగూడ మధ్య కొత్తగా నిర్మించతలపెట్టిన రైల్వే లైన్ అలైన్‌మెంట్‌లో ప్రజా ప్రయోజనాల రీత్యా తక్షణమే మార్పులు చేయాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కేంద్ర రైల్వే మంత్రిని, రైల్వే జనరల్ మేనేజర్ ను, ఇతర ఉన్నతాధికారులను కోరారు. ఈ మేరకు ఆయన వేర్వేరుగా వారికి లేఖలు రాశారు. ఖమ్మం జిల్లాల్లోని ప్రభావిత గ్రామ పంచాయతీల నుండి అందిన తీర్మానాలు, ఆయా గ్రామాల కు చెందిన వివిధ పార్టీల నాయకుల నుండి అందిన ప్రాతినిధ్యాలను పరిగణలోకి తీసుకుని, ఈ లేఖలు రాసినట్లు నామ నాగేశ్వరరావు తెలిపారు. డోర్నకల్ - మిర్యాలగూడ కొత్త రైల్వే లైన్ ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల మీదుగా ఈ కొత్త రైల్వే లైన్ వెళుతోందని చెప్పారు. తద్వారా ఉత్పన్నమవుతున్న అనేక సమస్యలను ప్రత్యేకించి రాస్తున్న ఈ లేఖల ద్వారా కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసికెళ్లినట్లు చెప్పాను. ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల, చిన్న వెంకటగిరి, గోళ్ళపాడు, ముత్తగూడెం, తెల్దారుపల్లి, పల్లెగూడెం, గుర్రాలపాడు, పోలేపల్లి, మద్దులపల్లి, ఏదులాపురం తదితర గ్రామ పంచాయతీల మీదుగా ఈ కొత్త రైల్వే లైన్ వేస్తున్నారని అన్నారు. రైతుల పొలాలు, ఇంటి స్థలాలు, ఇళ్ళు, సాధారణ ప్రజలకు కాకుండా విలువైన భూముల మీదుగా ఈ రైల్వే లైన్ వెళ్లడం వల్ల ప్రజలకు, సన్న, చిన్న కారు రైతులకు, సామాన్య పేద ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని నామ లేఖలో పేర్కొన్నారు. వాస్తవ కారణాల ఆధారంగా ప్రజలు లేవనెత్తిన ఆందోళనల ఆధారంగా ఈ లైన్ యొక్క అలైన్మెంట్ మార్చాలని సూచించారు. ప్రతిపాదిత లైను తన నియోజక వర్గంలో సుమారుగా 1.4 కిలోమీటర్ల మేర విస్తరించి ఉందని, ఖమ్మం జిల్లాలోని ఖమ్మం రూరల్ మండలం , నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల మీదుగా, అంటే ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గంలో నుంచి ఈ రైలు మార్గం ప్రతిపాదించారని అన్నారు. ఈ కొత్త రైలు మార్గం వల్ల గోళ్లపాడు, పోలేపల్లి, పల్లెగూడెం, రెడ్డిపల్లి, ఏదులాపురం, ముత్తగూడెం, మద్దులపల్లి, గుర్రాలపాడు, తీర్థాల, చిన్న వెంకటగిరి, తెల్దారుపల్లి తదితర గ్రామాలు ప్రభావితమయ్యాయని చెప్పారు. ఖమ్మం రూరల్ మండల గ్రామాలు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌కు కేవలం 3 కిలోమీటర్ల దూరంలోనే ఉన్నాయని, ఇప్పటికే హౌసింగ్ లే అవుట్లు , వెంచర్లలో ప్రజలు కొనుగోలు చేసిన వందలాది ఎకరాల వ్యవసాయ భూమి, ఇంటి స్థలాలు గత దశాబ్దంలో అభివృద్ధి చేయబడ్డాయని తెలిపారు. ధరణి నగర్, లక్ష్మీ గాయత్రి నగర్, నందనవనం, వెంకటేశ్వర నగర్, ఏదులాపురం గ్రామం, ఆదిత్య నగర్-1, ఆదిత్య నగర్-వంటి గేటెడ్ కమ్యూనిటీలు. వెంకటాద్రి నగర్-ఎల్, ఏదులాపురం గ్రామాలు గత 3 సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చేయబడ్డాయని నామ కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఫలితంగా ఈ ప్రాంతంలో చదరపు గజం భూమి విలువ రూ. 30 వేలు, అంతకంటే ఎక్కువగానే ఉందన్నారు. వ్యవసాయ భూమి విలువ దాదాపు ఎకరాకు రూ. 6 కోట్లు పలుకుతుందన్నారు. అందువల్ల భూముల వాస్తవ విలువలు మార్కెట్ విలువల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయని లేఖలో వివరించారు.



వ్యవసాయ పొలాలు , ఖరీదైన నివాస ప్రాంతాలు, ఇళ్ళు, విలువైన ప్లాట్లల్లో నుంచి ఈ కొత్త రైలు మార్గాన్ని ప్రతిపాదించడం వల్ల తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. అంతేకాకుండా భూ సేకరణకు పరిహారం చెల్లింపునకు సంబంధించి కూడా ప్రభుత్వంపై అధిక భారం పడుతుందని పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలానికి చెందిన రైతులు ఇప్పటికే తమ విలువైన భూములను నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ మేజర్ ఎడమ కాలువకు , వరంగల్ నుండి ఖమ్మం బైపాస్ రోడ్డు, కోదాడ నుండి కొరివి బైపాస్ రోడ్డు వంటి రహదారుల అభివృద్ధికి త్యాగం చేశారని గుర్తు చేశారు. ఇటీవల ప్రకటించిన నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు కూడా ఈ గ్రామాల భూములను తీసుకుందన్నారు. అత్యంత విలువైన ప్రాంతాల గుండా కొత్త లైన్ వేయడం ఏ విధంగానూ అంత శాస్త్రీయంగా ఉండకపోవచ్చు నన్నారు. అనేక రహదారి మార్గాల ద్వారా క్రాసింగ్, వంతెనల నిర్మాణం వల్ల కూడా ప్రభుత్వానికి పెనుభారం అవుతుందని నామ రైల్వే మంత్రి కి విన్నవించారు. 11 ప్రభావిత గ్రామ పంచాయతీలకు చెందిన స్థానిక ప్రజా ప్రతినిధులు రైల్వే లైన్ అలైన్మెంట్ మార్పు కోరుతూ తీర్మానాలను ఆమోదించారని,ఫిర్యాదులు తో సహా వాటిని రైల్వే మంత్రికి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రారంభ దశలో ఉన్న ఈ ప్రతిపాదిత రైలు లైన్‌లో అమరికను మార్చాలని నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .రైతుల మనుగడ కోసం వాస్తవాలను పరిగణలోకి తీసుకుని రైల్వే లైన్ సర్వేపై ప్రజాభిప్రాయాన్ని సేకరించేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని, ప్రతిపాదిత డోర్నకల్-మిర్యాలగూడ లైను అలైన్‌మెంట్‌ను మార్చడం ద్వారా ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను సిద్ధం చేసేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని ఎంపీ నామ నాగేశ్వరరావు కేంద్ర రైల్వే మంత్రిని కోరారు.

## నామకు కృతజ్ఞతలు

డోర్నకల్ - మిర్యాలగూడ కొత్త రైల్వే మార్గం వల్ల ఉత్పన్నమవుతున్న సమస్యలను కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసికెళ్లిన నామ నాగేశ్వరరావుకు ఖమ్మం రూరల్, నేలకొండపల్లి, తదితర మండలాలకు చెందిన బాధిత గ్రామాల ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, పేదలు కృతజ్ఞతలు తెలిపారు. సమస్య పరిస్కారం కోసం నామ ముందుండి పోరాడుతున్నారని పేర్కొంటూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.